
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 29 | మార్చి | 2025 ◆ పేజీలు : 8


## రామయ్య ను దర్శించుకున్న ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ కమీషనర్, అడిషనల్ కమీషనర్



**భద్రాచలం కల్చరల్ , మార్చి 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని రాష్ట్ర ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ కమీషనర్ (జీఎస్ కమీషనరేట్ ) జి.శ్రీ నివాసరావు, అడిషనల్ కమీషనర్ (సెంట్రల్ ట్యాక్స్)లు శుక్రవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదల తో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం, గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయంలోని ఉప ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారికి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.




- ఆసరా కోసం ఆశగా చూస్తున్న అవ్వ తాతలు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలే తప్ప.. ఫలితం లేదు
- సర్కారు కొలువుతీరి 15నెలలైనా ఆ ఊసే ఎత్తని వైనం
- సామాజిక భద్రత.. వట్టిమాటేనా...?
- ఇచ్చిన హామీ అమలేప్పుడు..?

## పండుటాకుల...
# ఎదురుచూపులు

పనిచేసుకునేందుకు వయసు సహకరించే పరిస్థితి లేదు.. జీవనం సాగేందుకు ఆధారమూ లేదు.. ఆదుకునేవారు లేరు వయసుపైబడిన అన్ని అర్హతలూ ఉన్నా ప్రభుత్వం అవ్వ , తాతలకు రూ . 4వేలు, దివ్యాంగులకు రూ .6వేలు పెంచి అందిస్తానన్న పింఛన్ అందించి ఆదుకోవడంలో ఎందుకో దాటవేసే ధోరణి అవలంబిస్తోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, అధికారులకు, ప్రభుత్వానికి దయ కలగడంలేదు.

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి



2 లో..

## స్వశక్తితో ఉపాది పొంది సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మార్చి 28(ప్రజాజ్యోతి):** ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం యువత ఎదురుచూడకుండా స్వశక్తితో ఉపాధి కల్పించుకుని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని

మిగతా 2 లో...

- కబ్జా కోరల్లో నాలుగు ఎకరాలు
- 2006 వరకు పోరంబోకు సర్కారీ భూమి
- 2007 నుంచి ఒక వ్యక్తి కబ్జాలోకి
- 2010లో లేని తహసిల్దార్ పేరుతో నకిలీ పాస్ బుక్
- ప్రభుత్వ భూమి అన్యాక్రాంత మవుతున్నపట్టించుకోని అధికారులు
- కోట్ల విలువ చేసే భూమి పై ప్రజాజ్యోతి ఫోకస్...



2 లో..

## పాల్వంచలో...
# ప్రభుత్వ భూమి స్వాహా

## స్వశక్తితో ఉపాధి పొంది సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో ట్రైకార్ గ్రామీణ రవాణా పథకం కింద అర్హులైన పాల్వంచ మండలానికి చెందిన జరపల లాల్సింగ్, టేకులపల్లి మండలానికి చెందిన బానోత్ అశోక్ కుమారైన నిరుద్యోగ యువకులకు మంజూరైన టాటా ఏంట్రా వి.30జోష్ బ్లూ 4 వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ సబ్సిడీ కింద ఈ వాహనాలను అందించడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందడంతో పాటు స్వశక్తితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఇన్చార్జ్ ఎస్వో భాస్కర్, డీఎస్వో ప్రభాకరరావులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ప్రభుత్వ భూమి స్వాహా

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 28, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ భూములకు డిమాండ్ ఎక్కువ..ఈ ప్రాంతం ఎక్కువగా ఇండస్ట్రీయల్ కారిడార్ కావడంతో ఇక్కడ భూమి కోట్లలో ధర పలుకుతుంది. ఇదే అదునుగా భావించిన కొందరు కబ్జా కోరులు కోట్ల విలువ చేసే భూమిపై కన్నేశారు. ఇంకేముంది సాక్ష్యాత్తు అది ప్రభుత్వ భూమి అని తెలిసినా ఏకంగా పాల్వంచ రెవిన్యూ కార్యాలయంలో 2010సంవత్సరంలో పని చేసిన తహసీల్దార్ హయాంలో ధృవీకరించినట్లు గుట్టు చప్పుడు కాకుండా నకిలీ పాస్ పుస్తకాన్ని సృష్టించుకుని ఏకంగా నాలుగు ఎకరాల ఐదు గుంటల ప్రభుత్వ భూమిని కబ్బా కోరులు స్వాహా చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. అయితే 2010సంవత్సరంలో పని చేసిన తహసీల్ధార్ వేరు..మరో ఇతర తహసీల్ధార్ ధృవీకరించినట్లు నకిలీ పాస్ పుస్తకంతో అడ్డంగా దొరికిపోయారు.

### కబ్జా భూములు విక్రయాలు చేస్తూ..

పాల్వంచలోని కిన్నెరసాని రోడ్డు సీతారామపట్నం లో సర్వే నెంబర్ 526 గల భూమి ఎప్పటి నుండో ప్రభుత్వం పేరుతో ఉంది. ఇందులో సుమారు 4 ఎకరాల 5 గుంటల భూమిని కొందరు కబ్జాదారులు ప్రణాళికబద్ధంగా ఆక్రమణ చేశారు. 2007 లో ప్రభుత్వ పేరిట ఉన్న భూమిని 2010లో కొందరు ప్రబుద్దులు తమ పేరిట నకిలీ పాస్ పుస్తకాలతో చెలామణి చేశారు. అప్పటికే పాల్వంచ మండల తహసీల్ధార్ గా ఉన్న అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ ఓ నకిలీ పాస్ పుస్తకాన్ని తయారు చేయించుకున్నారు. మల్లయ్య అనే పేరుతో సృష్టించుకున్న ఈ నకిలీ పాస్ పుస్తకంతో దశల వారీగా పేర్లు మార్చుకుంటూ , తమ అక్రమ కార్యకలాపానికి శ్రీకారం చుడుతున్నారు. 2014లో మల్లయ్య కుమారుడి వద్ద నుండి సేల్ డీడ్, తదుపరిగా మరో వ్యక్తి పేరుతో సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లాంటి పత్రాలకు పురుడు పోసారు. ప్రస్తుతానికి ధరణి వెబ్ సైట్ లో కూడా రిజిస్టర్ అయిన పేరుతో పట్టా పాస్ పుస్తకం పొందాలని చూసినా అది సాధ్యం కానట్టు తెలుస్తుంది. అయితే ఎప్పటి నుండో ఈ సర్వే నెంబర్ లోని 4 ఎకరాల 5 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా చెలామణి అవుతున్నా .. ప్రస్తుతం మాత్రం పట్టాదారు భూమిగా దర్శనమిస్తుంది. అయితే అందులో పట్టాదారుడి పేరు చూపియ్యక పోవడం గమనార్హం. ఈ ఎపిసోడ్ మొత్తంలో కబ్జాదారులు కనీస జాగ్రత్తను పాటించలేక పోయారు. 2010లో మండల తహసీల్ధార్ గా ఉన్న అధికారి సంతకం కాకుండా ఆ ముందు బాధ్యతలు నిర్వహించిన అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి అడ్డంగా దొరికిపోయారు. దీంతో ఈ విషయం చర్చని యాంశంగా మారింది. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రజాజ్యోతి ఈ అక్రమ భాగోతాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుంది. ఈ వ్యవహారం అంతా ప్రస్తుత కాలంలోనే కార్యరూపం దాల్చినట్లు ప్రజాజ్యోతి పరిశీలనలో తేలింది. కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని అక్రమార్కులు ఎలా కబ్జా చేశారు..? దీనికి సంబంధించిన కాగితాల సృష్టీకరణ ఎలా జరిగింది..? మొదటిగా భూ కబ్జాకు శ్రీకారం చుట్టింది ఎవరు..? పూర్తి ఆధారాలతో ప్రజాజ్యోతి ప్రత్యేక కథనాలు..ఈ విషయంపై ప్రస్తుతం పాల్వంచ మండల తహసీల్ధార్ వివేక్ ను వివరణ కోరగా రికార్డుల్లో చూసి, సర్వేయర్ తో మాట్లాడి వివరణ ఇస్తామని తెలిపారు.

# పండుటాకుల... ఎదురుచూపులు

**అశ్వారావుపేట, మార్చి 28, ప్రజాజ్యోతి :** పనిచేసుకునేందుకు వయసు సహకరించే పరిస్థితి లేదు.. జీవనం సాగేందుకు ఆధారమూ లేదు.. ఆదుకునేవారు లేరు వయసు పైబడిన అన్ని అర్హతలూ ఉన్నా ప్రభుత్వం అవ్వ , తాతలకు రూ . 4వేలు, దివ్యాంగులకు రూ .6వేలు పెంచి అందిస్తానన్న పింఛన్ అందించి ఆదుకోవడంలో ఎందుకో దాటవేసే ధోరణి అవలంబిస్తోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, అధికారులకు, ప్రభుత్వానికి దయ కలగడంలేదు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే పెంచిన పింఛన్లు మంజూరు చేస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. అధికారులు చెబుతున్నా మాటలు కుడా వట్టిమాటలుగానే మిగిలి పోతున్నాయి. ప్రభుత్వ పథకాలకు సంబంధించి వివిధ వేదికలపై వారు చేస్తున్న ప్రసంగాలు ప్రచారానికే పరిమితం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు ఇస్తున్న హామీలకు, క్షేత్రస్థాయిలో వాటి ఆచరణకు పొంతన ఉండటం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరిమహిళలు రూ . 4వేలు పింఛన్ పొందేందుకు అన్ని అర్హతలు ఉండి దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారుల నుంచి స్పందన మాత్రం శూన్యం. పింఛన్ డబ్బులు కోసం అవ్వ, తాతలు ఎప్పుడొస్తుందా అని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రతినెలా ప్రస్తుతం అందించే పింఛన్ సైతం సమయానికి రాకపోవడంతో వృద్ధులు దివ్యాంగులు వ్యక్తిగత అవసరాలతో పాటు మందులు ఇతర వాటిని కొనుక్కోవడానికి వారి చేతిలో డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నారు.

### ప్రభుత్వం నుంచి స్పందనేది..?

తాము అధికారంలోకి రాగానే వృద్ధుల పెన్షన్లను రూ .4 వేలకు దివ్యాంగుల పెన్షన్లు రూ. 6 వేలు ఇస్తామని చెప్పి హామీలు ఇచ్చింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న నెపంతో వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బంది పెట్టడం సరికాదని వారికి ఇచ్చిన హామీపై ప్రభుత్వ స్పందనను తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆర్థిక ఆలోచన చేయాలని సైతం వారు డిమాండ్ చేస్తున్నారు.

### జిల్లాలో ఆసరా లబ్ధిదారులు

కేటగిరి – లబ్ధిదారుల సంఖ్య వృద్ధులు – 44,761,వితంతు – 50319, చేనేత కార్మికులు – 17, బీడి కార్మికులు – 4, పైలేరియా – 170, డయాలసిస్ – 111, ఒంటరి మహిళలు –6218, దివ్యాంగులు –13375, కల్లు గీత కార్మికులు–145, ఏ ఆర్ టి. – 1170 మొత్తం 1,16,290 .

## ఆర్థిక వెసులుబాటు కారణంగా చూపుతారా....

- యూఎస్ ప్రకాష్ రావు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు కారణంగా చూపటంతో ఎంతోమంది నిరుపేదల ఆశలు, అడియాశలు అయ్యాయని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు అన్నారు. తెలంగాణలో పేదల బతుకులు భారంగా మారాయని, మాయమాటలతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు అందించే ఆసరాపెన్షన్ లలోనూ కక్కుర్తి పడుతున్నారని ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించే ప్రజాపాలన అని విమర్శించారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పెంచి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆశగా ఎదురు చూస్తున్నాం...

- పమిడి రాములమ్మ... ఫించన్ లబ్దిదారులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేల రూపాయలు పెన్షన్ పెంపు పై ఆశగా ఎదురుచూస్తున్నాం.. ప్రస్తుతం రూ.2016 పింఛనే అందుతుంది. అది సరిపోతలేదు. సీఎం రేవంత్ సార్ రూ.4 వేలు ఇస్తానంటిరి కదా అది అందేలా చూడాలి.

## ఊకదంపుడు ఉపన్యాసాలుతో ప్రజలకు ఒరిగేదేమీలేదు...

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్



అన్నిఅర్హతలున్నా అభాగ్యులకు పింఛన్ పెంచి అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, సామాజిక భద్రతలో భాగంగా ప్రభుత్వం అందించే పెంచిన పెన్షన్ కోసం ఎంతోమంది అర్హులు ఎదురుచూస్తున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ అన్నారు. పనిచేసుకోలేని ప్రభుత్వంపై ఆధారపడ్డా, నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ నిరంకుశత్వానికి బలవుతున్నాయని, ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు ఒరిగేదేమీలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి అర్హులైన అవ్వ, తాతలకు రూ . 4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్ అందించి ఆదుకోవాలి. ప్రభుత్వం తన బాధ్యతను మరిస్తే పోరాటాల ద్వారానైనా సాధించేందుకు వెనుకాడం. తక్షణమే అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరిమహిళలకు తెలంగాణప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఫించన్లు మంజూరు చేయాలి.

## మహోన్నత వ్యక్తిని కోల్పోయాం...

- ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు... మండల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు

**అశ్వారావుపేట, మార్చి 28, ప్రజాజ్యోతి:** క్రైస్తవ సమాజం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని ప్రవీణ్ పగడాల మరణం తీరని లోటని మండల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు అన్నారు. రాజమండ్రిలో అకాల మరణానికి గురైన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పేదలను అనాధలను పోషించే గొప్ప వ్యక్తి ప్రవీణ్ పగడాల అని ఆయన మృతి పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న దృష్ట్యా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవ సమాజంలో ప్రవీణ్ ఎంతో పేరు సంపాదించారని దైవం చూపిన బాటలో ఎంతోమందికి ఆదర్శంగా నిలబడ్డారన్నారు ప్రవీణ్ మరణం ప్రమాదం కాదని అనేకమందికి అనుమానంగా ఉందని ఆయన మృతి పై నిష్పక్షపాత విచారణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు కాక చంద్రరావు ,జనరల్ సెక్రెటరీ నడ్డి దేవదాసు, వైస్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, గౌరవ అధ్యక్షులు నంద్రు ప్రకాష్ రావు, జాన్సన్, జయరామ్ మండల పాస్టర్స్ ,సభ్యులు పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కార్యక్రమం






**అన్నపురెడ్డిపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల శాంతినగర్ గ్రామం పొలాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వడదెబ్బ గూర్చి అవగాహన కార్యక్రమము, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వడదెబ్బ ఒక్కోసారి ప్రాణాంతకం తీవ్ర అస్వస్థత కలిగించవచ్చు. కనుక అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**ముఖ్యంగా వడదెబ్బ సోకిందని నిర్ధారించడానికి ప్రధాన లక్షణాలు** 1.శరీరం అధిక ఉష్ణోగ్రత అనగా 40 డిగ్రీల సెంటిగ్రేడ్ లేదా అంతకంటే ఎక్కువ ఉండటం. 2.ఆందోళన గందరగోళంగా హడావుడిగా ఉండడం. 3. చెమటలు లేకపోవడం వల్ల చర్మం వేడిగా పొడిగా, ఎర్రబడినట్లుగా ఉండటం.4. నాడి హృదయ స్పందనలు వేగంగా ఉండడం. 5. శ్వాస నెమ్మదిగా తీసుకోవడం. 6. తీవ్రమైన తలనొప్పి. 7. వికారం లేదా వాంతులు అనిపించడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వడదెబ్బగా నిర్ధారించవచ్చు. అత్యవసర సంకేతాలు అనగా మూర్ఛలు లేదా స్పృహ కోల్పోవడం, పిలిచిన స్పందించకపోవడం, కోమాలోకి వెళ్లడం ఉన్నప్పుడు వడదెబ్బ తగిలిందని అనుమానించినట్లయితే వెంటనే అత్యవసర సేవలకు 108 కి కాల్ చేసి సహాయం వచ్చేవరకు నీడలోనూ ఉంచితే తడి బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి.

**వడదెబ్బ నివారణ మరియు చికిత్సలు గూర్చి కొన్ని చిట్కాలు :** 1.వేడి వాతావరణం లోనికి వెళ్లేటప్పుడు నీరు, ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే ద్రావణాలను పుష్కలంగా తాగాలి. 2. మంచి గాలి ప్రసరించే విధంగా వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. 3.ఎండలో పనిచేసే వారు మధ్య మధ్య లో విరామం తీసుకొని వేడెక్కకుండా ఉండడానికి చల్లని నీడ ఉన్న ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలి. 4. శరీరం ఉష్ణోగ్రత తేమ స్థాయిలను గమనించుకోవాలి .ఈ సలహాలు పాటించి వడదెబ్బను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి . ఎవరికైనా వడదెబ్బ తగిలిందని మీరు అనుమానించినట్లయితే వెంటనే వైద్య సహాయం కోసం కాల్ చేయండి. వ్యక్తిని చల్లని నీడ ఉన్న ప్రాంతానికి తరలించండి. దుస్తులను తీసివేసి శరీ రం చల్లబడటానికి చల్లని నీటిని ఉపయోగించండి లేదా తడిగుడ్డతో తుడవండి మంచి గాలి ప్రసరించేలాగా చూడండి. వ్యక్తికి చల్లని నీరు ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉన్న పానీయాలను ఇవ్వండి .ORS ద్రావణం త్రాగించడం చెయ్యాలి.

**వైద్య సహాయము ఎప్పుడు తీసుకోవాలి :** 1 వ్యక్తి మూర్ఛలో స్పృకోల్పోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తీవ్రమైన లక్షణాలను కనిపిస్తే. 2. ఇంటి వద్ద చికిత్స పొందిన 15 నిమిషాల్లో వ్యక్తి పరిస్థితి మెరుగు పడకపోతే. 3. గుండె జబ్బులు, మధుమేహం, మూత్రపిండాల వ్యాధులు వంటి వ్యాధి కలిగిన వారిని సకాలంలో, సరిగ్గా చికిత్స చేయకపోతే వడదెబ్బ ప్రాణాంతకం కావచ్చు అని గుర్తుంచుకోండి. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ ప్రియాంక , హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, జ్యోతి, ఆశా కార్యకర్త సీతమ్మ పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రిపదవి ఇవ్వాలి



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని మాదిగ జెఏసి భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ లు కోరారు. శుక్రవారం 13వ వార్డు కొత్త కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎంపి స్థానాలలో మాదిగలకు చట్ట సభలలో అవకాశం కల్పించనందున మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని, హైదరాబాద్ లో ఎమ్మెల్సీ స్థానానికి ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారుడు, మాదిగ జాతి ఉద్యమకారుడు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా మాదిగ జేఏసీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలో మహిళ విభాగం లేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు బొప్పి భాగ్యలక్ష్మి ని ఆ మహిళ అధ్యక్షురాలుగా తొలగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు, మండల గౌరవ అధ్యక్షులు ఇసుకల వెంకన్న, నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట పాఠశాల విద్యార్థులు విజ్ఞాన సందర్శన



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోగల ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక ఎర్రగుంట గ్రామం లోని శ్రీ రామకృష్ణ రైస్ మిల్ ను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు , మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో 6,7,8,9 తరగతుల విద్యార్థులు రైస్ మిల్లు లో జరిగే వివిధ రకాల పనులను మిల్లు యజమాని రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. వడ్ల నుండి ఏ విధంగా బియ్యం, తవుడు, ఊక, నూకలు ఏ విధంగా వస్తాయో తెలుసుకు న్నారు. ఈ స్థానిక చిన్న పరిశ్రమ సందర్శనలో ఉపాధ్యాయులు సునంద రెడ్డి, శాంత కుమారి, సరిత, ప్రమీల రాణి, జయరామ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠంలో చదువుకున్న అంశాలను స్థానికంగా పరిశీలించినప్పుడు మరింత అవగాహన కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## అన్నదానానికి రూ.లక్ష వితరణ



**భద్రాచలం కల్చరల్ , మార్చి 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో అన్నదానం నిమిత్తం మహారాష్ట్ర తానేకు చెందిన భక్తులు పవన్ కుమార్, కామాక్షి దంపతులు రూ. లక్ష వితరణగా అందజేశారు. ఈ నగదును ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబాకు అందజేశారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవస్థానం కమిటీ లో విశ్వహిందూ పరిషత్ సభ్యులకు స్థానం కల్పించాలి



**పాల్వంచ(రూరల్), మార్చి 28, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని కేశవాపురం–జగన్నాథపురం గ్రామంలోని దేవాలయాలు శాఖ పరిధిలో ఉన్న ప్రసిద్ధ శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం ధర్మకర్తల పాలక మండలి లో ధార్మిక సంస్థలు అయినటువంటి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ సంస్థల నుండి కూడా సభ్యులను తీసుకోవాలని కోరుతూ, దేవస్థానం ఈ.వో రజనీ కుమారి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, ఈ.వో మాట్లాడుతూ దేవస్థానం కమిటీ లో దేవుడిని నమ్మని వాస్తిక వాద పార్టీల వారి చోటు ఇవ్వడం కన్నా ధార్మిక సంస్థల ప్రతినిధులను తీసుకుంటే దేవాలయ పవిత్రతను కాపాడే ప్రయత్నం చేస్తారని ఆన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలలో జరుగుతున్న హలాల్ ను గతంలో నిషేదించినా మళ్ళీ దేవస్థానం పరిసరాలలో అమ్మవారికి సమర్పించే మొక్కులను హలాల్ చేస్తున్నారని, ఇది హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయమనీ, అమ్మవారికి అపవిత్రం అయిన నైవేద్యం ఎలా పెడతారని, కనుక దేవస్థానం పరిసరాలలో జరుగుతున్న అన్యమత హలాల్ ను తక్షణమే నిషేధించి, ఉల్లంఘించే వారిని కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీ కృష్ణమాచార్యులు, బజరంగ్దళ్ జిల్లా సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ రామోజు మధుసూదన చారి, పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోత్ లింబా నాయక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఖాజా గౌస్





**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఏఐసీసీ అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ లతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సరైన ప్రాధాన్యత, గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నేతలు, ముస్లిమ్ కులస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య లేకుండా ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్, ఫీడర్ ఏర్పాటు

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మార్చి 28(ప్రజాజ్యోతి ) :** ఐటీడీఏ ప్రాంగణంలో ప్రముఖులు బస చేసేందుకు ఏర్పాటు చేసిన హౌసింగ్ గెస్ట్ హౌస్ , గిరిజన భవనంలో విద్యుత్ సమస్య నివారణకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, ఫీడర్ ఏర్పాటు చేయగా దానిని ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖులు బసచేసే హౌసింగ్ గెస్ట్ హౌస్లో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉండేదని, ప్రత్యేక సందర్భాల్లో గిరిజన భవనంలో జరిగే సభలు, సమావేశాల్లో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుండటంతో ఆ రెండు భవనాలకు రూ.4లక్షలతో 100కేవీ ట్రాన్స్ఫార్మర్, కెపాసిటర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారమైందన్నారు. శ్రీరామ నవమికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటిస్తున్నందున హౌసింగ్ గెస్ట్ హౌస్లో మైనర్ రిపేర్లు ఉంటే చేయించాలని, వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించి ముస్తాబు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏపీవో జనరల్ డేవిడ్రా జ్, ఏపీవో పవర్ వేణు, ఏటీడీవో అశోక్ కుమార్, టీఏ శ్రీనివాస్, ఏఈ రవి, డీఈ జీవన్ కుమార్, ఏఈ దుర్గాప్రసాద్, సబ్ ఇంజనీర్ రాజారాం, చలపతి పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల గడువు పెంపు

- మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 28 ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (తెలంగాణ): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని మే 31వ తేదీ వరకు పొడిగించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.11,88,120ధరఖాస్తుల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10,34, 074 ధరఖాస్తులు చేసుకున్నారని,ఇంకా సుమారు 1,54,046మంది ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గడువు తేదీని మే 31వరకు పొడిగించటం జరిగిందన్నారు. కావునా ఇట్టి అవకాశాన్ని ఎస్.సి, ఎస్.టి, ఈబిసి, మైనారిటీ ,దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం కల్చరల్ , మార్చి 28(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణకవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



# రేపటితో ముగియనున్న ఇఫ్తార్ విందు

- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుపై సుముఖత చూపని
- రాజకీయ నాయకులు ప్రముఖ వ్యక్తులు
- ఎన్నికల సమయంలో మాత్రం పోటీపడి ఇఫ్తార్ విందులు ఏర్పాటు
- పాల్వంచలో ఈ ఏడాది ఎక్కడ కనిపించని ఇఫ్తార్ విందులు
- కనిపించని తోఫా కిట్ల పంపిణీ



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 28 ప్రజా జ్యోతి:** రంజాన్ మాసం నెల ప్రారంభం పైన నాటినుండి ముస్లిం సోదరులకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తులు సోదర భావంతో ముందుకు వచ్చి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేవారు , కానీ ఈ సంవత్సరం పాల్వంచలో ఏ ఒక్కరు కూడా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు ఎక్కడ కనిపించలేదు, ప్రభుత్వం తరఫున ఇటీవల కొత్తగూడెం క్లబ్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన విషయం తెలిసింది, కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కారణంగా అందుబాటులో లేకపోవడంతో శనివారం ముస్లిం సోదరులకు పాల్వంచలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం, ఇది ఇలా ఉండగా ఓట్ల సమయంలో మాత్రం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యక్తులు, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార సంస్థల వారు ముస్లిం సోదరులకు పోటీపడి వివిధ ప్రాంతాలలో ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసేవారు, కానీ ఏడాది పాల్వంచ పట్టణంలో ఎక్కడ కూడా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు చేసినట్లు కనిపించలేదు, అదేవిధంగా నిరుపేద ముస్లింలకు తోఫా కిట్లను అందించేవారు, కానీ ఈ సంవత్సరం తోఫా కిట్లను కూడా అందించకపోవడంపై పలువురు ముస్లింలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఇఫ్తార్ విందులు, తోఫా కిట్ల పంపిణీ పై ముస్లిం నాయకులు మాజిద్ ఖురేషి , ఎండి యాకూబ్ పాషా, పలువురు ముస్లిం సోదరులు వివరణ కోరగా, పట్టణంలోని ప్రముఖ వ్యక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తమకు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసి సంతోషాన్ని పంచుకునేవారని తెలిపారు ,అదే విధంగా నిరుపేద ముస్లింలకు తోఫా కిట్లను పంపిణీ చేసేవారని, ఈ సంవత్సరం అలాంటివి ఏమి ముస్లిం సోదరులకు అందలేదని పాపాయ్యారు.

# ప్లాస్టిక్ విక్రయిస్తే సహించేది లేదు: సెక్రటరీ మహేష్



**బూర్గంపహాడ్ మార్చ్ 28 (ప్రజాజ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ సారపాక లో సెక్రెటరీ మహేష్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై ఉక్కుపాదం మోపారు. ఈ నేపధ్యంలో శుక్రవారం తన సిబ్బందితో పాటు వావ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బందితో కలిసి వ్యాపార దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. గతంలో తనిఖీలు నిర్వహించి పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో పలుచోట్ల ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని మరోసారి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో ఐటిసి ఈశ్రీ ఫౌండేషన్ వావ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రోజా దుకాణదారులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ కవర్ల తయారీలో కలిపే రంగులలో క్యాన్సర్ కారకాలు ఉంటాయని వాటి ద్వారా ఆహార పదార్థాలు కలుషితమై క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలు తాగే పాల బాటిల్ లో ప్లాస్టిక్ బాటిల్ వాడడం వలన పలు రకాలైన ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ ఆట వస్తువులు సైతం పిల్లల అనారోగ్యానికి కారకాలని...వాటి ద్వారా పిల్లల్లో నాడీ వ్యవస్థ, మానసిక ఎదుగుదలలో లోపాలు తలెత్తుతాయని అన్నారు. ప్లాస్టిక్ కు బదులు కాగితపు సంచులు, స్టెయిన్ లెస్ స్టీల్, ఇత్తడి, రాగి వస్తువులను వాడితే ఉపయోగకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వావ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్టు అధికారులపై దాడికి యత్నించిన ఇసుకాసురులు



**టేకులపల్లి, మార్చి28, ప్రజాజ్యోతి :** అక్రమంగా శంభునిగూడెం ఫారెస్టు ప్రాంతం నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా ఫారెస్టు అధికారులు అడ్డుకొనగా వారిపై గ్రామస్తులు దాడికి యత్నించిన సంఘటన చంద్రుతండా గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం టేకులపల్లి మండలం శంభునిగూడెం, మొర్రేడు వాగు నుండి ఫారెస్టు ప్రాంతం నుండి చంద్రు తండాకు చెందిన ఐదు ట్రాక్టర్లు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న తరుణంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ హారిక ఆధ్వర్యంలో వాటిని ఆపే ప్రయత్నం చేయగా ట్రాక్టర్తో వారిని ఢీకొట్టేందుకు ప్రయత్నించగా వారు భయపడి తప్పుకున్నారు. ట్రాక్టర్లు వెళ్లిపోయాయి. ఈ సంఘటనపై కొత్తగూడెం రేంజర్ కు ఫోన్ ద్వారా విషయం తెలపగా రేంజర్ శ్రీనివాస్, డీఆర్ఓ తోలెం వెంకటేశ్వర్లు చంద్రుతండాకు చేరుకొని నిందితులను గుర్తించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఫారెస్టు అధికారులకు, గ్రామస్తులకు మధ్య ఘర్షణ ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా ఫారెస్టు అధికారులు మాట్లాడుతూ ఫారెస్టు స్థలాల నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులపై దాడికి ప్రయత్నిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ హారిక, దేవ సింగ్, బీట్ ఆఫీసర్లు దేవి, రామ్మూర్తి, బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మార్వో కు పిఆర్టియు మండలశాఖ వినతిపత్రం అందజేత

**టేకులపల్లి, మార్చి28, ప్రజాజ్యోతి :** పిఆర్టియు టిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇచ్చిన పిలుపులో భాగంగా జిపిఎఫ్ పెండింగ్ ,టిఎస్ జిఎల్ఐ, ఎస్ఎల్ బిల్లుల ను వెంటనే విడుదల చేయాలనీ డిఎ, పి ఆర్సి ప్రకటించి , సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలనీ తెలిపారు. పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిఆర్టియు మండలం శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగ భవానికి వినతి పత్రం అందజేశారు.పిఆర్టియు టిఎస్ టేకులపల్లి మండలశాఖ అధ్యక్షులు జి .మోతిలాల్ మాట్లాడుతూ ఆదాయం పన్ను చెల్లించి దాచుకున్న సొమ్మును తిరిగి తీసుకొనుటకునెలలు,సంవత్సరాలు పడుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే హైకోర్టులకు వెళ్లి మా సొమ్మును మాకు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేయవలసిన దుస్థితి ఏర్పడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి ఏం.విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్ , మండల అధ్యక్షులు మోతిలాల్ , ప్రధాన కార్యదర్శి బి. రమేష్ బాబు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. బాలు, పిఆర్టియు నాయకులు బి .హతిరం,మూడ్ రమణ, బి.శంకర్,సి ఎచ్.మురళిధర్రావు ,వెంకటరెడ్డి,రవీందర్ ఆర్టీడీ.సిఐ జరా భిక్షం మండలంలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.



# ఉపేందర్ మృతదేహం లభ్యం

- 36గంటల పాటు శ్రమించిన రెస్క్యూ బృందాలు
- ఆసుపత్రి ఎదుట బీఆర్ఎస్, వామపక్ష పార్టీల ఆందోళన



**భద్రాచలం, మార్చి 28(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో ఆరంతస్థుల భవనం కుప్పకూలిన సంఘటనలో మరో మేస్త్రి ఉపేందర్ మృతదేహం వెలికితీశారు. దీంతో 36 గంటలుగా అధికార యంత్రాంగం, రెస్క్యూ బృందాలు చెమటోడ్చి శ్రమించడంతో ఊపిరి పీల్చుకున్నట్లయింది. ఈ ఘటన జరిగి 36 గంట లు కావడంతో తొలుత చల్లా కామేశ్వరరావును కష్టపడి శిథిలాల నుంచి బయటకు తీసినప్పటికీ ఆ సుప త్రికి తరలించగా వైద్యం పొందుతూ మృ తిచెందా డు. మరుసటి రోజు శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో రెస్క్యూ బృందం శిథి లాల్లో చి



క్కుకున్న ఉపేందర్ మృతదేహాన్ని వెలికితీశారు. అయితే ఈ మృతదేహాలను భద్రాచలం ఏరియా ఆసుపత్రి మార్చురీ గదికి పంపారు. పోస్టు మార్టం చేయాలంటే మా కుటుంబాలకు న్యాయం చే యాలని కుటుంబసభ్యులు భీష్మించుకుని కూర్చోవ డంతో వైద్యులు పోస్టుమార్టం గదికి వెళ్లలేకపోయారు.

**ఏరియా ఆసుపత్రి ఎదుట బీఆర్ఎస్, వామపక్ష పార్టీల ఆందోళన....**

భద్రాచలం ఏరియా ఆసుపత్రి మార్చురీ వద్ద ఉపేందర్, కామేష్ మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలంటే కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణ చందర్రావు, పట్టణ నాయకులతో పాటు వామపక్ష పార్టీల నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, ఎంబీ. నర్సారెడ్డి, గడ్డం స్వామి, కుల సంఘాల నాయకులు కుటుంబసభ్యులతో కలిసి మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలంటే ఒక్కో కుటుంబానికి రూ. కోటి పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డి



మాండ్ చేశారు. బాధిత కుటుంబాల న్యాయమైన కోరికను తీర్చిన తర్వాతే మృతదేహాలకు పోస్టు మార్టం చేయాలని, లేకపోతే అప్పటివరకు మృత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించబోమని ఆందోళన ఉధృతం చేశారు. అనంతరం బీఆర్ఎస్, వామపక్ష నాయకులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి న్యాయం జరిగేంతవరకు మీతో కలిసి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆర్డీవో దామోదర్రావును కలిసి ఆరంతస్థుల భవన నిర్మాణం కుప్ప కూలిన అంశంతో పాటు మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విషయంపై మాట్లాడారు. ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేసి తీరాల్సిందేనన్నారు. ఇదిలా ఉండగా అధికారులు బాధిత కుటుంబాలను భద్రాచలం యం యల్ ఏ తెల్లం వెంకట్రావు స్వయంగా రంగప్రవేశం చేసి బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సమక్షంలో కారకులను పిలిపించి న్యాయం చేయడంతో పాటు ఆర్థికంగా భరోసా ఇస్తామని హామీ ఇప్పించడంతో ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వరరావు పర్యటించా రు. జెకె-5 ఓసీ, నూతన జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. జెకె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం వి.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలన్నారు. అనంతరం నూతన జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ నిర్వహించారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేలా చూడాలని ఏరియా జియంకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ను కలిసిన ఏఐటీయూసీ బృందం



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వరరావు ను శుక్రవారం గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య మాట్లాడుతూ జెకె ఓసి విస్తరణ అనుమతులు వచ్చే వరకు జెకె 5 ఓసిని నడిపించేలా చూడాలని కోరారు. అదే విధంగా విస్తరణ ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరగా ప్రారంభించేలా సహాయ, సహకారాలు అందించాలని, ఇల్లందు ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి స్థానచలనం లేకుండా ఇల్లందు విస్తరణ ఓసి బొగ్గు వెలికితిత పనులు కంపెనీ ఉద్యోగులచే నిర్వహించే విధంగా కృషి చేయాలని కోరారు. అందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు రాజారాం, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

**భద్రాచలం టౌన్, మార్చి 28(ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి లో భాగంగా ఆలయ మాడవీధుల విస్తరణ క్రింద భూములు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలకు ఆర్డీవో కార్యాలయంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సుమారు 17 కుటుంబాలు 10కోట్ల 82లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. మిగతా కుటుంబల వారికి రేపటిలోగా అందించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు.



## 100 శాతం ఉత్తీర్ణత సాదించాలి



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి లోనుకకుండా 100 శాతం ఉత్తీర్ణత సాదించాలని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం సింగరేణి పాఠశాల విద్యార్థులను స్వయంగా కలిసి పరీక్షలు ఎలా రాస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు పరీక్ష సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించాలని కోరారు. సింగరేణి సి అండ్ యండి బలరాం ఆదేశాల. మేరకు పరీక్ష కేంద్రాల వద్దకు వెళ్లి విద్యార్థులను కలిసి పరీక్షలు ఎలా రాస్తున్నారో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు సంఘాలుగా ఏర్పడితే అధిక లాభాలు సాధించవచ్చు

- కృషి విజ్ఞాన కేంద్రం జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లక్ష్మీ నారాయణమ్మ




**ములకలపల్లి, మార్చి 28, ప్రజా జ్యోతి:** రైతులు సంఘాలుగా, ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పడి వ్యవసాయ ఉత్పత్తులకు విలువలు జోడించి, తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ నారాయణమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతు సంఘాలు, ఉత్పత్తి దారుల సంఘాలతో అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు. సంఘాలతో కలిగే లాభాలను రైతులకు వివరించారు. సంఘాలను ఏర్పటు చేసుకోవాలని రైతులను కోరారు. నియోజకవర్గ భూములకు అనువైన పంట రకాలను వివరించి, వివిధ పంటల వైవిధ్యీకరణ అడుగులు వేయాలని వివిధపంటల లో చేపట్టవలసిన సాగు మెళుకువలు రైతులకు వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్, కెవికె శాస్త్రవేత్తలు నవీన్ కుమార్, శివ, స్థానిక వ్యవసాయ అధికారి అరుణ్ కుమార్, దమ్మపేట వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతు ఉత్పత్తి దారుల, రైతు సంఘాల అధ్యక్షుడు శ్రీ కృష్ణ, సోయం కృష్ణ, పసుపులేటి గణపతి, వ్యవసాయ విస్తీరణ అధికారులు మనోహర్, రమేష్, రాహుల్ గాంధీ, రజనీకాంత్ రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**ములకలపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి:** ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి వి దశ్రు, మండల అధ్యక్షుడు పూర్ణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని స్థానిక తహశీల్దార్ జి పుల్లారావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పెండింగ్ లో ఉన్న టిజిఎఫ్, టిఎస్ జిఎల్ఐ, ఎస్ఎల్ , బిల్లులను విడుదల చేసి, డీఏ, పిఆర్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పి ఆర్ సి వెంటనే అమలు చేయాలన్నారు. పాల్వంచ జడ్పిఎస్ఎస్ ఉపాధ్యాయుడు పొదిలి సత్యనారాయణ కు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రామస్వామి, నాగమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్



**ములకలపల్లి, మార్చి 28, ప్రజాజ్యోతి :** ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లును మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ముస్లింలు శుక్రవారం ప్రార్ధనల అనంతరం మండల పరిధిలోని జగన్నాథపురంలో చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ దేశ ముస్లిం సమాజం, ప్రతిపక్షాలు, పౌర సంఘాల అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రస్తుత సమావేశాల్లోనే బిల్లును ఆమోదింపజేసుకోవాలని మోడీ సర్కార్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బిల్లును అడ్డుకొని ఆమోదం పొందకుండా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో నేతలు ముస్లిం సమాజానికి చేసిన వాగ్దానాలను ఆయన గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ముస్లిం సమాజంలో ఇంత ఆందోళన వ్యక్తమవుతున్నా ఇంతవరకు చంద్రబాబు తన వైఖరిని స్పష్టంగా ప్రకటించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఏమాత్రం తేడా జరిగినా సుదీర్ఘ దేశవ్యాప్త నిరసనలు, ఆందోళనలు, పోరాటాలకు ముస్లిం సమాజం సిద్ధమై ఉందన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ జబ్బార్, జమీర్, షబ్బీర్, వాజిద్, యాఖూబ్, బాజీబాబా, మౌలానా, ఖన్నా, జమాల్, జానీ తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రిలో అగ్నిప్రమాదం



**భద్రాచలం టౌన్, మార్చి 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలో రెవిన్యూ కాలనీ నందు శుక్రవారం సాయంత్రం ఒక ఇంటిలో అగ్ని ప్రమాదం జరిగినట్టు సమాచారం. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం ఇంటి యజమానులు లేని సమయంలో అగ్ని ప్రమాదం సంభవించినట్టు తెలియచేశారు.సమయానికి ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఫారెస్టు అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

**టేకులపల్లి,మార్చి28, ప్రజాజ్యోతి:** ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ హారిక, ఆమె సిబ్బందితో కలిసి శంభునిగూడెం గ్రామ పంచాయితీ పరిధి నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్లును వెంకట్యాతండా వద్ద పట్టుకోవడానికి వెళ్లగా ట్రాక్టర్ యజమానితో కలిసి స్థానికులు ఫారెస్ట్ అధికారులను తిట్టి,విధులకు ఆటంకం కలిగించారని ఫారెస్టు అధికారి హారిక ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. అలాగే రెండు వేర్వేరు ప్రాంతాలలో రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని చంద్రుతండా పవన్, శంభునిగూడెం సురేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా టీచర్స్ బెనిఫిట్స్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి





- యస్.టీ.యూ,టీ.యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్

**టేకులపల్లి,మార్చి 28,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ టీచర్స్ కు ఉద్యోగవిరమణ తర్వాత అందవలసిన పెండింగ్ బెని ఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని యస్.టీ. యూ,టీ.యస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానంద్ గౌడ్ డిమాండ్ చేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొ మ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధు లు నిర్వహిస్తున్న మేకల జ్యోతి రాణి ఉద్యోగ విరమణ ఈ నెల 31 న చేయ వలసి వుండగా ముందస్తుగా శుక్రవారం 28 వతేదీ న పాఠశాలలో ఉద్యోగ విరమణ సన్మాన మహోత్స వాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ పీఎస్ బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పొగాకు లక్ష్మి ఆధ్వర్యంలో టేకులపల్లి ఎంఈఓ జగన్ సారధ్యం వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాక్టో చైర్మన్ సదానంద గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం టీచర్స్ కు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్, జీ.పీ. యఫ్. ను వెంటనే అందచేయాలన్నారు. చిత్త శుద్ధి అంకిత భావం తో పని చేస్తే ఖచ్చితంగా గుర్తింపు వస్తుందనీ,జ్యోతి రాణి గతంలో వివిధ పాఠశాలలో విధులు నిర్వహించి ప్రభుత్వంచే పొందిన అవార్డులను గుర్తు చేసారు.ప్రతి ఉపాధ్యాయులు జ్యోతి రాణి ని ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని ఈ కార్యక్ర మం లో పాల్గొన్న వక్తులు సూచిం చారు. ముందుగా పాఠశాల విద్యార్థు లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విద్యాబుద్దులు నేర్పించిన జ్యోతి రాణి గురువు ను సన్మానించారు. జిల్లా విద్యాశాఖ నుండి మానిటరింగ్ ఆఫీసర్ నాగ రాజశేఖర్ మాట్లాడుతూ జ్యోతి రాణి వివిధ పాఠశాలలో చేసిన సేవలు,వాటికి గుర్తింపుగా వచ్చిన అవార్డ్ ను ఒక పుస్తక రూపంలో పొందుపరచి అందిస్తే భావి తరాల ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని విద్యాబోధనకు ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాఖ్యత గా వ్యవహరించిన స్కూల్ ఇంచార్జి హెచ్ఎం జర్పుల పద్మ, ఐఇఆర్పి టీచర్ నీరజా షారోన్ సన్మాన పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు. జిల్లా సమ్మిళిత విద్యాశాఖ అధికారి సైదులు, అకడమిక్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టేకులపల్లి, లక్ష్మీదేవి పల్లి హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,కొండలరావు, భద్రాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తాళ్లూరు వెంకటేశ్వరరావు, పాఠశాల స్థలదాత, ఎల్ ఎం బి బ్యాంక్ మాజీ చైర్మన్ దోర్నాల పాపారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామ ర్స్ అధ్యక్షుడు కొదమూరు శ్రీనివాసరావు, ప్రతినిధులు పల్లపోతు సాయి, హంసరాజ్ జకోటియా, మొరిశెట్టి నరసింహారావు, ఎన్నారై డోనర్స్ అసోసియేషన్ ప్రతినిధి మిట్టపల్లి పాండురంగారావు, సమాజ సేవ కుడు మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, కాంగ్రెస్ నాయకుడు బుర్ర ధర్మయ్య, దోర్నాల మోహన్ రావు, నారదాసు బిక్షమయ్య, కృష్ణ, నరసింహారావు, వెంకటే ష్,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాధవరావు,సుబ్బారావు, చందర్, మంగీలాల్, లాల్ అహమ్మద్, హత్తి రామ్,బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ లోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు గ్రామ పెద్దలు పాల్గొని జ్యోతి రాణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన





**పాల్వంచ, మార్చి 28(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచ కెరియర్ గైడెన్ సెల్,జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల,పాల్వంచలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది,ఈ జాబ్ మేళాకు ఫాక్స్ కాన్, భారత్ బయోటెక్,టెక్ ష్యూర్ ఇన్స్పెక్షన్ సర్వీస్, బజాజ్ ఫైనాన్స్ కంపెనీలు పాల్గొన్నాయి,150 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరికి ఇంటర్వ్యూ నిర్వహించి సెలెక్ట్ చేసుకున్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్ మాట్లాడుతూ ఆయా కంపెనీలు జీతంతోపాటు ఉచిత రవాణా భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయని,టెక్ ష్యూర్ సంస్థ 60 రోజులపాటు ట్రైనింగ్ లో ఉచిత వసతి,భోజన సదుపాయం కల్పిస్తారని, ట్రైనింగ్ పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశం కల్పిస్తారని తెలియజేశారు,ఇలాంటి అవకాశాలు జిల్లా యువత అందిపుచ్చుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ,ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాల అటానమస్ హోదాతో నడుస్తుందని, ప్రతి సంవత్సరం డిగ్రీ పూర్తయిన అభ్యర్థులకు ఇలాంటి జాబ్ మేళాల ద్వారా మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు,ఏప్రిల్ 10వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న కంపెనీలతో మరొక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో చేరి, విద్యతోపాటు,ఉచిత శిక్షణ కార్యక్రమాలు,ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ టి అరుణకుమారి మాట్లాడుతూ మా కళాశాలలో కెరియర్ గైడెన్స్ సెల్ ద్వారా విద్యార్థులకు అనేక శిక్షణా కార్యక్రమాలు,నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి వారు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తయారు చేస్తున్నాము,మా దగ్గర చదివిన విద్యార్థులు సమాజ శ్రేయస్సులో కూడా భాగస్వామ్యం చేయడమే మా సెల్ యొక్క ఉద్దేశమని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సభ్యులు కోటగిరి రాంబాబు, మాధవి, పొట్లపువ్వు శ్రీనివాస్, పారెల్లి శ్రీనివాస్, రమేష్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ శ్రీదేవి, విమల, దీపిక, సౌమ్య, ధర్మారావు, రాజ్ కుమార్, డాక్టర్ కాళేశ్వరరావు, కరుణాకర్, శ్రీను, కావ్య, కరీమా తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాలకు ఇక అనుమతి లేదు



**ఇల్లందు, మార్చి 28, ప్రజాజ్యోతి:** పట్టణంలోని జగదాంబ సెంటర్ శిల్ప ఎలక్ట్రానిక్స్, సీతారామ థియేటర్ ఎదురుగా డివైడర్ మధ్యలో నుంచి వాహనాలకు ఇక అనుమతి లేదు. నిత్యం ఈ ప్రాంతాలలో ఆకస్మాతుగా వాహనాలు రావడం వల్ల ఇతర వాహనాలు, పాదచారులకు ఇబ్బంది, ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలు, ఇబ్బందులు పడే విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లడంతో శుక్రవారం ఆ రెండు ప్రాంతాల్లో కేవలం పాదాచారులు మాత్రమే వెళ్లే విదంగా వాహనాలు వెళ్లకుండా మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు సిబ్బంది మూసి వేయడం జరిగింది. దింతో ప్రజలు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.